
నవభూమి
నల్లగొండ
అనుబంధం
05 ఫిబ్రవరి,2025 బుధవారం పేజీలు:4
www.epaper.navabhoomi.in



# ఇంటర్ ప్రాక్టికల్స్‌కు భారీగా గైర్హాజరు



**నల్లగొండ, నవభూమి :** ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలకు తొలిరోజే విద్యార్థులు భారీగా గైర్హాజరయ్యారు. సోమవారం నుంచి ఒకేషనల్, జనరల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 942 విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ, ప్రైవేట్, కస్తూర్బా, మోడల్ స్కూళ్లతో పాటు గురుకుల జూనియర్ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు రెండు పూటలా పరీక్షలు నిర్వహించారు.నల్లగొండ జిల్లాలో నల్లగొండ జిల్లాలో మొత్తం జనరల్, ఒకేషనల్ విభాగంలో కలిపి 446 మంది గైర్హాజరయ్యారు. ఉదయం జరిగిన జనరల్ విభాగంలో 1,257 మందికి గాను 1,214 మంది హాజరు కాగా 43 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,375 మంది విద్యార్థులకు 1161 మంది హాజరు కాగా 211 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన జనరల్ , ఒకేషనల్ విభాగాల్లో ప్రయోగ పరీక్షకు విద్యార్థులు 2012 మందికి 1,915మంది హాజరు కాగా 96మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జనరల్ విభాగంలో 833 మంది విద్యార్థుకు గాను 820మంది హాజరయ్యారు. 12మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,179మంది విద్యార్థులకు 1095మంది హాజరు కాగా 84 మంది గైర్హాజరయ్యారు.

**యాదాద్రి భువనగిరి జిల్లాలో**

యాదాద్రిభువనగిరి జిల్లా వ్యాప్తంగా 42 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ జనరల్, ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగింది. మొదటి రోజు 115 మంది గైర్హాజరయ్యారు. జనరల్ ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షల్లో 586 మందికి గాను 579 మంది హాజరు కాగా 7 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ పరీక్షలకు 1,564 మందికి గాను 1456 మంది హాజరు కాగా 108 మంది గైర్హాజరయ్యారు. అయితే ఈ నెల 3 నుంచి 22 వరకు మూడు దఫాలుగా రెండు పూటలా జరుగనున్న ప్రాక్టికల్స్‌కు జనరల్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం, ఒకేషనల్ కోర్సుల విద్యార్థులు 6,200మంది హాజరు కావాల్సి ఉంది. ఇంటర్ నోడల్ అధికారి సీ రమణితో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, జిల్లా పరీక్షల విభాగం అధికారులు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.సూర్యాపేట జిల్లాలోనూ...సూర్యాపేట జిల్లాలో ప్రాక్టికల్స్ పరీక్షలకు 381 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లాలోని 44 కేంద్రాలను కేటాయించగా అందులో 7 ప్రభుత్వ, 15 ప్రభుత్వ రంగ సంస్థల్లో, 22 ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయి. ఉదయం నిర్వహించిన పరీక్షలకు ఒకేషనల్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 1086 మంది హాజరుకావాల్సి ఉండగా 872 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు.

214 మంది గైర్హాజరయ్యారు. జనరల్ విద్యార్థులు 918 మందికి 883 మంది మాత్రమే పరీక్షకు హాజరు కాగా 35 మంది హాజరు కాలేదు. మధ్యాహ్నం ఒకేషనల్ ప్రాక్టికల్స్‌కు 985 మందికి 888మంది హాజరు కాగా 97 మంది ప్రాక్టికల్స్ రాయలేదు. జనరల్ విద్యార్థులు 718 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 683 మంది మాత్రమే రాశారు. 35 మంది ప్రాక్టికల్స్‌కు గైర్హాజరయ్యారని సూర్యాపేట జిల్లా అధికారి భానునాయక్ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి

# మొండి చెయ్యి



మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 4:–** కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చెయ్యి ఇచ్చిందని మిర్యాలగూడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ నిర్మాణ బాధ్యులు డబ్బికార్ మల్లేష్ ఆరోపించారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ అధ్యక్షతన రాగిరెడ్డి వీరారెడ్డి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని పూర్తిగా మొండి చెయ్యిచ్చి విద్యారంగాన్నీ నిర్వీర్యం చేసినదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంకణం కట్టుకుందన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వానికి నూతన జాతీయ విద్యా విధానం పై ఉన్న శ్రద్ధ విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించాలని లేదా అని ప్రశ్నించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి ఏమాత్రం సరిపోవన్నారు. దేశంలో విద్యా రంగానికి వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించకుండా విద్యార్థుల పక్షాన కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. తక్షణమే పున పరిశీలించి విద్యారంగానికి కొఠారి కమిషన్ చెప్పిన విధంగా కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలకు పూనుకుంటామని సందర్భంగా హెచ్చరించారు. నరేంద్రమోడీ ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీలను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రైవేట్ కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం యుజిసినీ తీసుకురావడం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుకూలంగా విద్యార్థులకు ఫెలోషిపులు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిధుల పెంపు ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఇవి ఏమాత్రం సరిపోదన్నారు. నిర్మలమ్మ ప్రవేశపెట్టిన బడ్జెట్ నిమ్మకు నీరెత్తినట్లు ఉందన్నారు. తక్షణమే బడ్జెట్లో సవరణ చేసే విద్యారంగానికి అధిక నిధులు కేటాయించేంతవరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్, బాలికల కన్వీనర్ ప్రసన్న, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, సంపత్, మిర్యాలగూడ మండల కార్యదర్శి మణి, నాయకులు అనిల్, అఖిల్, శివ, బన్నీ, ప్రవీణ్ పాల్గొన్నారు

# ఆయుర్వేద వైద్యాన్ని ప్రోత్సహించాలి





## విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాలి

# చేనేత వృత్తి కళా నైపుణ్యం అద్భుతం

## పోచంపల్లిని సందర్శించిన నేషనల్ సెక్యూరిటీ అండ్ స్టాటిస్టిక్ ప్రతినిధుల బృందం

**భూదాన్‌పోచంపల్లి నవభూమి** చేనేత వృత్తి కలానైపుణ్యం ఎంతో అద్భుతంగా ఉందని నేషనల్ సెక్యూరిటీ అండ్ స్టాటిస్టిక్ దేశ ,విదేశీ బృంద ప్రతినిధులు కొనియాడారు.సోమవారం జాతీయ రక్షణ కళాశాల అకాడమీ ఇన్చార్జ్ మేనేజర్ జనరల్ సమర్ధు నగర్ ఆధ్వర్యంలో 16 మంది వివిధ దేశాలకు చెందిన ప్రతినిధుల బృందం పోచంపల్లిని సందర్శించారు.ఈ సందర్భంగా పోచంపల్లి టూరిజం పార్కులో చేనేత జోలి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ వీరికి ద్వారా స్వాగతం పలికారు ఈ సందర్భంగా చేనేత కళా ప్రక్రియని సంబంధించి టూరిజం మ్యూజియం సందర్శనతో పాటు కళాపూర్ హ్యాండ్లూమ్ యూనిట్లు చేనేత కళా ప్రక్రియను పూర్తిగా పరిశీలించారు. అనంతరం చేనేత సహకార సంఘం ని సందర్శించి చేనేత కార్మికుల ఉపాధి కల్పన, మార్కెటింగ్ విధానాలు పై ఆరా తీశారు. ఈ సందర్భంగా జనరల్ సమర్ధు నగర్ మాట్లాడుతూ నేషనల్ సెక్యూరిటీ అండ్ స్టాటిస్టిక్ లో శిక్షణ పొందుతున్న వీరు పోచంపల్లి చేనేత వస్త్ర కళా నైపుణ్యం పై అధ్యయనం చేయడానికి వచ్చారనిఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి గంగాధర్. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,జడ్పీ సీఈవో శోభారాణి, చేనేత ఏడి శ్రీనివాస,మున్సిపల్ కమిషనర్ అంజిరెడ్డి, ఎంపీడీవో భాస్కర్ , ఎమ్మార్వై వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు,

పోచంపల్లి టూరిజం పార్కులో ప్రతినిధుల బృందం



చేనేత మొగ్గాన్ని పరిశీలిస్తున్న ప్రతినిధులు







# బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చట్టం చేయాలి

- కులగణనపై ప్రభుత్వం తొందరపాటు చర్యలొద్దు
- సర్వే లెక్కలను ప్రజలకు బహిర్గతం చేయాలి
- బీసీ రిజర్వేషన్లు పెంచాలి



**కోదాడ ఫిబ్రవరి4నవభూమి** బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు తమిళనాడు తరహాలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం కాకుండా చట్టంచేసి కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంటుకు నివేదించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు సిరికొండ శ్రీనివాస్ ప్రజాపతి డిమాండ్ చేశారు. బీసీ కుల గణన సర్వేపై కోదాడ పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాల ఆవరణలో బీసీ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభు త్వం సేకరించిన కులగణన లెక్కలను తక్షణమే ప్రజల ముందు బహిర్గతం చేయాలని సూచించారు. కుల గణన లెక్కలపై బీసీ సంఘాలు, మేధావులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రివర్గ ఉప సంఘం అంటూ హడావిడి చేస్తూ గందరగోళ స్థితిలో నిర్ణయాలు తీసుకోవ ద్దని, ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా చట్టపరమైన అవరోధాలు తలెత్తకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంటుకు నివేదించే బీసీ కులగ ణన జనాభా లెక్కలు శాస్త్రీయ బద్ధంగా, న్యాయబద్ధంగా శాసన ప్రక్రియ ద్వారా పకడ్బందీగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కులగణనపై మంత్రివర్గ ఉప సంఘం ఇప్పటివరకు ఎవరితోనూ చర్చిం చలేదని, బీసీ సంఘాలు, బీసీ మేధావులు, న్యాయ నిపుణులతో చర్చించకుండా మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయాలు ఎలా తీసుకుంటుందని ప్రశ్నించారు. తమిళనాడు తరహాలోనే వ్యవహరించి రిజర్వేషన్లకు కావాల్సిన అన్ని ప్రక్రియ లను సంపూర్ణంగా అమలు చేసే దిశగా వెళ్లాలని, లేనిపక్షంలో ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ఇచ్చిన ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన ప్రక్రియను ప్రారంభించడం హర్షనీయమని ఆ కుల గణన నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేస్తేనే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో బీసీ, ఎస్సీ సంఘం నాయకులు బెల్లంకొండ కాశయ్య గౌడ్, మద్దుల సత్యనారాయణ యాదవ్, దార్ల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతపై

# అవగాహన కలిగి ఉండాలి

- సంపూర్ణ బ్యాంకింగ్ ఖాతాదారుల పాఠశాలగా తేజ విద్యాలయ సరి కొత్త రికార్డు
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోదాడ మేనేజర్ వీరస్వామి





**కోదాడ ఫిబ్రవరి4నవభూమి** విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాలి అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోదాడ మేనేజర్ వీరస్వామి అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామ శివారులోని తేజ విద్యాలయ పాఠశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోదాడ మేనేజర్ వీరస్వామి ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యత పై అవగాహన కల్పించి మాట్లాడారు. పాఠశాలలో అర్హత ఉన్న (192) మంది విద్యార్థులు అందరు బ్యాంకు ఖాతాలు తెరవడం శుభపరిణామం అని పేర్కొన్నారు. మొత్తం అర్హత ఉన్న విద్యార్థులు బ్యాంక్ ఖాతా దారులుగా అకౌంట్స్ తెరవడం కొత్త రికార్డుగా నిలిచిపోతుందని ఈ సందర్భంగా తెలిపారు. నేటి విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత చాలా ముఖ్యం అని వివరించారు. దీని రిజర్వ్ బ్యాంకు వారు పాఠశాల విద్యలో భాగం చేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆర్థిక పరంగా పొదుపు విలువ తెలుసు కోవడం. డబ్బును డిజిటల్ టెక్నాలజీ సహాయంతో వాడటం , ఆర్థిక పరమైన సైబర్ నేరాల నుంచి జాగ్రత్త వహించడం వంటి అంశాలపై చైతన్యం చేయడం జరిగింది. తేజ విద్యాలయ ఆర్థిక అక్షరాస్యత విద్యలో భాగంగా విద్యార్థులకు అందరికి ఉచితంగా శూన్య ఎకౌంట్ బ్యాంకు ఖాతాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోదాడ వారి సహకారంతో ఖాతాలను తెరిపించడం జరిగింది. ఇందులో (72) మంది అమ్మాయిలు (120) మంది అబ్బాయిలు కలరు. (11) సంవత్సరాలు దాటిన ప్రతి విద్యార్థికి బ్యాంకు ఖాతా తెరచే అవకాశం రిజర్వ్ బ్యాంక్ వారు కల్పించారు. దీనిని ఉపయోగించుకున్న పూర్తి స్థాయి పాఠశాలగా కోదాడ తేజ విద్యాలయ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బ్యాంకు ఖాతా పుస్తకాలను ఫీల్డ్ ఆఫీసర్ సాయి నాథ్ , బ్యాంక్ మేనేజర్ వీరస్వామి , విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, అకడమిక్ సహాయకులు జోస్ సామ్యూల్ , అకౌంటెంట్ గడ్డం కల్పన పాల్గొన్నారు.



# ఆశ వర్కర్లకి హెరిటేజ్ మార్పులు కలపాలని సిఐటియు డిమాండ్



**గరిడేపల్లి నవభూమి** ఈరోజు గరిడేపల్లి లో సిఐటియు ఆధ్వర్యంలో కరిడేపల్లి పీఎస్లో జనరల్ బాడీ జరిగినది మండాది ఉమా అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు యాకూబ్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకి వెయిటేజ్ మార్కులు కలపాలని ఆశ వర్కర్లను గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం దాటిన క్రమబద్ధీకరణ చేయకపోవడం బాధాకరమని అన్నారు ఆశ వర్కర్లు సర్వే చేసిన బిల్లులు విడుదల చేయాలని

# ఘనంగా రథసప్తమి వేడుకలు



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 4:-** మిర్యాలగూడ పట్టణం రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో మంగళవారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున శ్రీనాగ సాయి, దత్తాత్రేయ అభిషేకం అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు అజయ్ త్రిపాటి ఆధ్వర్యంలో రంగులతో సూర్యుడి బొమ్మను గీసి నైవేద్యం వండి పూజలు చేశారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి రథసప్తమి వేడుకల్లో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకి రాముడు, విక్రం వాసు అంజిబాబు పద్మ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు

# వక్ఫ్ బోర్డు మస్జిద్ సరాయే మీరాలం రంజాన్ ఏర్పాట్లకై చర్యలు తీసుకోవాలి

## సబ్ కలెక్టర్ అమిత్‌కు మస్జిద్ ముసల్లియాన్ వినతి

**మిర్యాలగూడ నవభూమి** పట్టణం పురాతన, వక్ఫ్ బోర్డు ఆధీనంలోనీ సరాయే మీరాలం మస్జిద్ కమిటీ పదవీ కాలం నవంబర్ 16, 2024న ముగిసింది, అప్పటి నుండి ఆలనా పాలన చూడాల్సిన బాధ్యత వక్ఫ్ బోర్డుదన్నారు. బోర్డు తరపున ప్రతినిధిని నియమించలేదన్నారు. రంజాన్ ఉపవాసాల మాసం మార్చి ఒకటి నుండి ప్రారంభం అవుతుందన్నారు. మస్జిద్ కు సున్నం వేసే పనులు, నీటి సరఫరా, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు బాధ్యులెవరు లేకపోవడంతో నిర్వహణ కష్టం అవుతుందన్నారు. మిర్యాలగూడ డివిజన్ వక్ఫ్ అధికారి బాధ్యతల దృష్ట్యా జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించి ఏర్పాట్లు చేయించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో రద్దయిన మస్జిద్ కమిటీ సభ్యులు ఎండి. అస్లాం, ముసల్లియాన్ షేక్ అబ్దుల్లా, ఎం.ఎ.సమీఖాద్రీ, ఎండి.ముజీబ్, ఎండి.ఆరిఫ్, ఎండి.జహంగీర్, ఎండి.మోయిజ్, ఖాజా హమీదుద్దీన్, ఎస్కే.అయూబ్ పాల్గొన్నారు.




# కన్నుల పండుగగా భాద్రావతి భావన ఋషి కళ్యాణం

## ఘనంగా లక్ష గాయత్రి మహా యజ్ఞం

## లక్ష గాయత్రి మహా యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

## కళ్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో నిర్వహిస్తున్న మార్కండేయ స్వామి దేవాలయ 48వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఘనంగా లక్ష గాయత్రి మహా యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పద్మశాలీలంతా లక్ష గాయత్రీ మహా యజ్ఞంలో పాల్గొన్న. లక్ష సార్లు గాయత్రి మంత్రాన్ని జపిస్తూ యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం సాయంత్ర వేల ముత్యాల పందిరి సుందరంగా అలంకరించి పద్మ బ్రాహ్మణుల మంత్రోచ్చారణల తో భావన ఋషి, బద్రావతి కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు తడక వెంకటేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ సీతా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేష్ ,వనం కృష్ణ , అటిపాముల నాగేష్, జిట్ట చంద్రమౌళి, పెండంపాండు, మెరుగు యతినందం, నక్క రామచంద్రం, బడుగు బలమని ,గుండు జయలక్ష్మి, దొరక పద్మావతి పుట్టబత్తిని శిరీష ,దేవాలయ ప్రధానఅర్చకులు దోరనాల కృష్ణ , అర్చక సలహాదారులు రుద్ర పాండురంగ శాస్త్రి, దేవాలయ అర్చకులు మహేశ్వరం ప్రసాద్, బొమ్మ పాండు ,మేకల నరేందర్ తదితరులు ఉన్నారు.







# డంపింగ్ యార్డ్ వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు పరిసర వార్డు, గ్రామ ప్రజల వినతి



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 4:-** మిర్యాలగూడ పట్టణం, గూడూరు గ్రామ శివారులోని డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ కు మంగళవారం వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి డంపింగ్ యార్డ్ తొలగించాలని పోరాడుతున్న ఇప్పటివరకు అధికారులు పాలకులు పట్టించుకోలేదన్నారు. డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు చేసేటప్పుడు చెత్తను రీసైక్లింగ్ చేసి కంపోస్టు ఎరువు తయారు చేస్తామని ప్రజలను నమ్మబలికి డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేశారన్నారు. ఇటీవల ఆందోళన చేస్తే వర్మీ కంపోస్టు తయారు చేస్తున్నారన్నారు. ఇక్కడ నుంచి తొలగించి ప్రాణాలను కాపాడాలని మున్సిపల్ కమిషనర్ వేడుకున్నారు. కార్యక్రమంలో రాంనగర్ (బంధం), పద్మావతినగర్, ఈదులగూడెం, గూడూరు, బాధలపురం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేసేందుకు యత్నం

## బిఆర్ఎస్ నేత వినోద్ కుమార్



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 4:-** రాష్ట్రంలో బీసీలకు అన్యాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మిర్యాలగూడ బిఆర్ఎస్ యువనాయకులు కాతోజు వినోద్ కుమార్ ఆరోపించారు. మంగళవారం సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ సర్వే నిర్వహించి 60శాతం పైగా బీసీలను 46శాతంకు తగ్గించి స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేసి బీసీలపై వైఖరి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రచార కార్యదర్శి సింగం సత్యనారాయణ, ఉమారెడ్డి, చంద్రమౌళి, నవీన్ ఉన్నారు.

# సర్వారంలో పోస్టర్ ఆవిష్కరణ ఎమ్మార్పీఎస్ ఎంజేఏఫ్ నాయకులు

**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి మండలం సర్వారం లక్షల దప్పుకులు వేల గొంతుకలు చలో హైదరాబాద్ పద్మశ్రీ మందకృష్ణ మాది గ పిలుపుమేరకు ఫిబ్రవరి ఏడో తారీఖున జరగబోయే కార్యక్రమమును గూర్చి పోస్టర్ ఆవిష్కరణ లోని జరిగినది.అంబేద్కర్ విగ్రహం దగ్గర సర్వారంలో ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బరిగల బజార్ మ్మ వీరయ్య మాది గ.ఎంజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒగ్గు. విశాఖ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఒగ్గు. అబ్బు రాములు మాదిగ, తెల్ల అంజయ్య మాదిగ, నందిగామ. సైదులు మాదిగ, బరిగెల కృష్ణ మాదిగ , భీమ పంగు నాగేశ్వరావు మాదిగ,రాజేష్ మాదిగ, చంటి మాదిగ, కరుణాకర్ మాదిగ, నరసింహ మాదిగ,పెద్దలు చిన్నలు యువకులు ప్రజలు పాల్గొన్నారు.

